


లోకంలో అనేక రకాల దుఃఖాలున్నాయి. వీటిల్లోకి కొత్తగా చేరేది పత్రికా దుఃఖం- యీ పత్రికా దుఃఖం ఏమిటంటే ఏం చెప్పను? డబ్బెట్టి పేపరు కొనుక్కుని చదివి ఏడవటం... వార్తల్ని చూసి ఏడుస్తారా అంటే ఏడిపించే వార్తలుంటే ఏడుస్తారు కాని యీ కొత్త రకం దుఃఖం వాట్ల వాటిల్లోకి రాదు.

పెద్దకర్మల ఫోటోలు, ప్రకటనలు వేస్తారు. అవి ఎవరి కోసమైనా వాటిని తప్పకుండా చదివేది మనవే. ఆ ఫోటోలు కొన్ని ముసలివి, కొన్ని చిన్నవాళ్ళవి, కొన్ని ఆడ వాళ్ళవి, కొన్ని మగవాళ్ళవి వారి వారి కుటుంబాలు అన్నీ పేర్లతో సహా తెలుస్తాయి. లోకంలో ఎవరు పోయినా దుఃఖమే. పోయారు పోతే ఫర్లేదని ఎవరూ అనుకోరు గదా! ఇలా లోకాన్ని వదిలి వెళ్ళిపోయేవారంతా ఎక్కడి కెళ్ళిపోతారో ఎవరికీ తెలీదు కదా! వాళ్ళ గురించి రాసింది చదివినపుడు 'అయ్యో అయ్యో' అని మనస్సు చివుక్కుమంటుంది. మృత్యుతాండవ నృత్యకేళి దిన పత్రిక నిండా అక్కడక్కడ దర్శనమిచ్చి ఎవరు నెక్స్ట్ అన్నట్లు రేపెవరి గురించి వింటామో కదా అనిపిస్తుంది. తండ్రి లేనివాళ్ళూ, తల్లి లేనివాళ్ళూ, అప్తుల్ని పోగొట్టు కున్నవాళ్ళూ- ఇలా వీళ్ళంతా ఎల్లకాలం ఏడుస్తూ కూర్చుంటారా? ఏడ్చి ఏడ్చి క్రమంగా అంతా మర్చి పోతారు. ఒక మనిషి మనమధ్య నుంచి హఠాత్తుగా మాయమయిపోతే ఏర్పడే వెలితి అతను కూర్చునే కుర్చీలో, పడుకునే మంచం, అతని పెట్టె, అతని వస్తువులేమి చూసినా కొట్టవచ్చినట్లు బాధపెడుతుంది. వచ్చిపోయినవాళ్ళ వస్తువుల్ని దాచేసినా వాళ్ళ జ్ఞాపకాలు ఎక్కడికీ పోవు. ఎగిరే పిట్టలు, గంతులేసే తువ్వాయి, వీథుల్లో పరుగులెట్టి ఆడుకునే పిల్లలు, దొమ్ములు వేసే అమ్మాయిలు, క్రికెట్ ఆడే కుర్రాళ్ళు, స్కూళ్ళ నుంచి ఎగురుకుంటూ వచ్చే పిల్లలు, స్కూటర్లమీద, కార్లలోను, లారీల్లోను, సైకిళ్ళ మీద తిరిగే రకరకాల మనుషులు, కాలవల్లో యీదే కుర్రాళ్ళూ, బుడగలు, బూరలమ్మేవాళ్ళూ, కూరగాయలమ్మే ఆడాళ్ళూ, గోనె సంచుల్లోకి చిత్తుకాగితాల్ని ఏరేవాళ్ళూ, గంట వాయిస్తూ ఐస్ ఫ్రూట్‌లు అమ్మే కుర్రాళ్ళూ, ఇస్త్రీ పెట్టెల వాళ్ళూ, రిక్షావాళ్ళూ, లాట్రీ టిక్కెట్లవాళ్ళూ ఎటు చూసినా జీవన విలాసమే, జీవచైతన్యమే, అంతటా నవజీవనమే, బృందావనమే! దీనికంతా విపరీతంరోడ్డు మీంచి మోసుకెళ్తున్న శవమే. శవం మన జీవనోత్సవం మీద, మన ఆనందం మీద, మన చైతన్యం మీద ప్రొటెస్ట్. శవం జీవితానికి పులిస్టాపు. శవం అన్నిట్నీ వెక్కిరిస్తున్నట్లు వుంటుంది, మన ఆశల్ని, కలల్ని, కన్నీళ్ళని, బాధల్ని, ఆహోల్ని ఇంకా ఎన్నిటినో.

కమింగ్ టు ది పాయింట్, సినిమావాళ్ళ అడ్వర్టైజమెంట్లు కూడా బాగా చూస్తాను. అందులో ఎంతో కనపడని హాస్యం- తెలిసి ఎక్కువతనం, ఇంకా ఎన్నో తమాషాలుంటాయి. ప్రతివాడూ తన చిత్రం రికార్డులు బద్దలుకొట్టిందంటాడు. అంతటితో వూరుకోక ఏ హాల్లో ఎంత డబ్బు వసూలయిందో అంకెలు వేస్తారు. ఈ అంకెలు, తారీఖులు, దస్తావేజులు ఎవడిక్కావాలి? ఆత్మస్తుతి ఎంత నవ్వు పుట్టిస్తుందో నటీనటులు తమని తాము పొగుడుకుంటున్నపుడు చూడాలి. పోస్టర్లు చూసి సినిమాలోకి పారిపోయి దాక్కోవటమంటే మళ్ళీ బయటికొచ్చాక యీ మార్చి ఎండల్లో భయంకరమైన చెమ్మల్తో వీథిలోకొచ్చి జీవితాన్ని చూసి వణకటమే. అంతా ఎక్కడికో ఓ చోటికి పారిపోవాలనుకుంటారు. తన మంచి తాను ఎంత

## కళ్ళు

దూరం పరిగెత్తి దాక్కోగలదు? తరవాత ప్రపంచంలో కెల్లా తెలివితక్కువ ప్రశ్న 'సినిమా బావుందా' అని. జీవితం బావుండి వున్నది కనుక సినిమా బావుండే పెదవాడికి. సినిమా ఏం చేసిందంటే మన భాషను మార్చేసింది? బట్టల్ని, కథల్ని, లైఫ్ స్టయిల్స్‌ని మార్చేసింది.

ఆ గొడవ అలా వుంచితే- టి.వి.లో గాని, పేపర్లో గాని 'తప్పిపోయినాడు', 'తప్పిపోయింది' ప్రకటనలు మాత్రం నాకు చాలా బాధ, గాభరా కలుగుతుంది. వాళ్ళంతా ఏమైపోతారో అని నా వర్రీ. ఒక్కో తప్పిపోవడంలో ఒక్కో ట్రాజెడీ వుంటుంది. పైగా విన్నేమి అనం, ఏ కోసం ఒళ్ళు తెలుసుకుంది, బుజ్జ పిట్ట, కన్ను, చెవ్వు అంతా ఏ కోసం తెలుసుకున్నా రని రాస్తారు. పైగా తెలుసుకున్న భాష, వగైరా దుస్తుల రంగు, హాయి, ఇంగ్లీషు తెలుగు హిందీ, ఉర్దూ ఏమేమి మాట్లాడగలడో అన్నీ చెప్తారు.

కొంతమంది పరీక్షలు ఫేలయి, ఇంట్లో సరిగా చూడక, కొడతారని భయపడి పారిపోతూ వుంటారు. ఇలా పారిపోయినవాళ్ళు దొరికారో లేదో, ఏమైనారో అని మనసుపిస్తుంది. వాళ్ళు దొరక్కపోతే వాళ్ళ కుటుంబాలు ఏమై వుంటాయి? వాళ్ళు దొరికితే ఏమైనట్లుంటారు? ఇంత భయంకరమైన లోకంలో పిల్లి వాళ్లకు అన్నం ఎవరు పెడతారు? బట్టలు మాత్రే మరో జత బట్టలెవరు యిస్తారు? అమ్మో అని కడుపునొప్పి, కాలునొప్పి వస్తే ఎవరు చూస్తారు? మెంటలు కేసుల సంగతి మనం చెప్పలేం కాని, చాలామంది ఇంట్లో సుఖంలేకే పారిపోతూ వుంటారు? ఇల్లు ఇల్లే- ఇంటికి సాటి మరేదీ లేదు.

కొంతమంది సినిమాల్లో చేరడానికి, కొంతమంది అమ్మాయిలు అబ్బాయిల్తో, అబ్బాయిలు అమ్మాయిల్తో, కొంతమంది పెళ్ళాలకు భయపడి యిల్లు వదిలి పారి పోతూ వుంటారు. పారిపోయినవాడు కాని, అదికాని తిరిగి వచ్చాక మళ్ళీ ఇంట్లో అడ్జస్ట్ కావడానికి చాలా అవస్థపడాలి. అసలు మోడర్న్ లైఫ్‌లో చాలా టెన్షన్లున్నాయి. కూచుంటే టెన్షన్, లేస్తే టెన్షన్-

అయితే ఎందుకో ఒకందుకు ఇంట్లోంచి పారిపోయి అనంతర గొప్పవాళ్ళయి తిరిగొచ్చినవాళ్ళు యేల్చూరి విజయరాఘవరావుగారి లాటివాళ్ళు ఎంతమంది వుంటారు? అఫ్‌కోర్స్ బారిష్టర్ పార్వతీశం ఇంట్లోంచి పారిపోయి లండన్ వెళ్ళాడనుకోండి మొక్కపాటి నరసింహశాస్త్రిగారిలా! చలంగారి కొడుకు ఇంట్లోంచి పారిపోయి ఇంతవరకూ తిరిగి రాలేదు? కొడవటిగంటి కుటుంబరావుగారి బ్రదరు కొడవటిగంటి వెంకట-సుబ్బయ్యగారు మంచి కథలు రాసేవార్ట- వారు కూడా ఇల్లు వదలివెళ్ళి మళ్ళీ తిరిగి రాలేదుట? ఇలా యిళ్ళ లోంచి పారిపోయినవారి కథలు ఎంతో బాధని కలిగిస్తాయి, నిజమే. కొందరు వీథిలోకి వెళ్ళి మళ్ళీ తిరిగి రాకుండా మాయమయిపోతారు. ఇవన్నీ నాకు తప్పి పోయినాడు అడ్వర్టైజ్‌మెంట్ చూడగానే జ్ఞాపకాని కొచ్చి మనస్సును కలవరపెడతాయి.

మన దినపత్రిక మన హైస్కూలోని కుర్చీపోయిన కాలాను చూస్తే వుంటుంది. దాని తప్పేమిటి? అందుకే అప్పుడప్పుడు పత్రిక చదవకుండా దియ్యం డబ్బామీద బోర్లిస్తూ వుంటాను. చదవకపోతే మాత్రం మనస్సు ఎక్కడికి పారిపోతుంది. చదవని పత్రిక డబ్బా మీంచి దొంగచూపులు చూస్తూ వుంటుంది? పత్రికకి కళ్ళున్నాయి. మీరు పత్రికని చూసినట్లే మిమ్మల్ని అది కూడా చూస్తుంది తెలుసా? ఓకేనా?

— పురాణం సీత